## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి జైలు..

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 15 : మద్యం తాగి వాహనం నడిపిన కేసులో ఓ వ్యక్తికి ఏడు రోజుల జైలు శిక్ష పడినట్లు సీఐ సట్ల రాజు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశాయిపేటకు చెందిన రాసమల్ల సురేశ్, తండ్రి దేవదాసు మద్యం తాగి వాహనం నడుపుతుండగా, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో అతడిని పట్టుకుని కోర్టుకు పంపించారు. కాగా, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ జనగామ అతడికి ఏడు రోజుల జైలు శిక్ష విధించిందని సీఐ వెల్లడించారు.

## ఉచిత ఆక్యుపంచర్ వైద్య సేవలు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 15 : ప్రపంచ ఆక్యుపంచర్ డేను పురస్కరించుకుని హనుమకొండలోని పెట్రోల్‌పంపు ఎదురుగా గాయత్రీ బ్యాంకు పక్కన ఉన్న అగాపే హోలిస్టిక్ న్యూరోక్లినిక్‌లో శుక్రవారం వరకు ఉచిత అక్యుపెంచర్ వైద్య సేవలు అందించనున్నట్లు ఆరోగ్య రత్న డాక్టర్ నంబూరి సుబ్రమణ్యం తెలిపారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ఆక్యుపంచర్ వైద్యం ద్వారా మోకాళ్లనొప్పి, నడుము(ఎల్4, ఎల్5), మెడ నొప్పి(సీ3, సీ4), కీళ్లవాతం, పక్షవాతం తదితర రోగాలు శాశ్వతంగా నివారించవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సఖీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 15 : సఖీ కేంద్రం సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా లీగల్ కౌన్సిలర్ ఏ శ్రీదేవి సూచించారు. సఖీ వన్ స్టాప్ కేంద్రం ఆధ్వర్యంలో హనుమకొండ బాసిత్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కేస్ వర్కర్ వినీల సఖీ సేవలపై వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ జ్యోతి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో షాపల్లి వార్డు సభ్యురాలు మృతి

జఫర్‌గఢ్, నవంబర్ 15 : మండలంలోని షాపల్లికి చెందిన 3వ వార్డు సభ్యురాలు కొడారి యాకమ్మ(54) గుండెపోటుతో బుధవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ ఆండాలు, వార్డు సభ్యులు, బీఆర్‌ఎస్, సీపీఐ నాయకులు, గ్రామస్తులు యాకమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు శివయ్య, యాదగిరి, వెంకన్న, సీపీఐ మండల కార్యదర్శి రమేశ్ పాల్గొన్నారు.

# బహిరంగ సభను విజయవంతం చేయాలి

- లక్ష మందితో భారీ బహిరంగ సభ
- ప్రతి ఇంటికెళ్లి బొట్టు పెట్టి సభకు ఆహ్వానించాలి
- బహిరంగ సభతో పిచ్చి పట్టిన కుక్కల్లాగా మాట్లాడిన కాంగ్రెస్ నాయకుల దిమ్మతిరగాలె
- ఓటుకు నోటు కేసులో దొంగ, రియల్ ఎస్టేట్ బ్రోకర్ రేవంత్‌రెడ్డి
- ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

వేలేరు, నవంబర్ 15 : స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఈ నెల 20న నిర్వహించే భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని, ఘన్‌పూర్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభతో పిచ్చి కుక్కల్లాగా మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ నాయకుల దిమ్మతిరిగిపోవాలని స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మడికొండలోని ఎస్‌ఆర్ గార్డెన్‌లో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మునిగెలా రాజు, మరిజె నర్సింహారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేలేరు, ధర్మసాగర్ మండలాల ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్ శ్రేణులు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు అందరూ సమష్టిగా కృషిచేసి సుమారు లక్ష మందిని సమీకరించి సభను విజయవంతం చేయాలని కోరారు. ప్రతి బూత్ నుంచి కనీసం 200 మంది తరలివచ్చేలా ప్రతి కార్యకర్తను, ఓటరు సంప్రదించి సభకు తరలించాలన్నారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. సభ తర్వాత కాంగ్రెస్ పార్టీ నాయకులు మూల్లేమూట సర్దుకుని పోయేలా సభను దిగ్విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ నాయకులు చెబుతున్న కర్ణాటక మోడల్ ఫెయిల్యూర్ మోడల్ అని ఎద్దేవా చేశారు. ఇటీవల ఘన్‌పూర్‌లో చేపట్టిన కాంగ్రెస్ సభ ప్రజలు లేక తుస్సుమందని విమర్శించారు. సభలో కనీసం పట్టుమని 10వేల మంది కూడీ లేరని, రేవంత్‌రెడ్డి రెచ్చిపోయి మాట్లాడారని వ్యాఖ్యానించారు. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ, రియల్ ఎస్టేట్ బ్రోకర్ రేవంత్‌రెడ్డి అని విమర్శించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంపై కనీస అవగాహన లేని ఎమ్మెల్యే అభ్యర్థి ఇందిరా ప్రజల సమస్యలు ఎలా తీర్చుతుందని ప్రశ్నించారు. 2018లో పోటీ చేసి వెళ్లిపోయిందని, మళ్లీ 2023 ఎలక్షన్‌లో పోటీ చేసేందుకు వచ్చి అవగాహన లేని మాటలు మాట్లాడుతున్న ఇందిరా ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలకు ఏం సేవ చేసిందో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. రఘునాథపల్లి పోలీసు స్టేషన్‌లో ఇందిరాపై చీటింగ్ కేసు నమోదై ఉన్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి ఓటు వేస్తే ఆగమైపోతామని, ప్రజలు ఆలోచించి అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్ కారు గుర్తుకు ఓటు వేసి ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను గెలిపించుకోవాలని కోరారు. ఆలాగే ఘన్‌పూర్ గడ్డపై గులాబీ జెండాను ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఎంపీపీలు సమ్మిరెడ్డి, కవితారెడ్డి, జడ్పీటీసీలు చాడ సరితారెడ్డి, పిట్టల శ్రీలత, డీసీసీబీ డైరెక్టర్ గుండ్రెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ ఆవాల రాధికరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ కాలేరు కరంచంద్, వైస్‌ఎంపీపీలు సంపత్, రవీందర్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు కాయిత మాధవరెడ్డి, పెసరు రమేశ్, కర్ర సోమిరెడ్డి, నాయకులు కీర్తి వెంకటేశ్వర్లు, విజయపురి మల్లికార్జున్, కుడా మాజీ డైరెక్టర్ బిల్లా యాదగిరి, రైతు బంధు సమితి కన్వీనర్ సొంపల్లి కరుణాకర్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గుజ్జుల రాంగోపాల్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే గ్రామాలు సుభిక్షం

- కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఎంపీపీ జయశ్రీ
- ఇంటింటా ప్రచారం చేసిన నాయకులు, కార్యకర్తలు


లింగాలఘనపురం, నవంబర్ 15 : సీఎం కేసీఆర్‌తోనే గ్రామాలు సుభిక్షంగా ఉన్నాయని, ఈ నేపథ్యంలోనే నెల్లుట్లకు జాతీయ స్థాయి అవార్డు లభించిందని ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నెల్లుట్లలో ఆమె బుధవారం ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా అందించాలన్నారు. ఆ సంఖ్యను చూసి ప్రతిపక్షాలకు కళ్లుబైర్లు కమ్మాలన్నారు. అసలీ మండలంలో కాంగ్రెస్, బీజేపీలకు ఉనికే లేదన్నారు. ఆ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. ఆరు పథకాల హామీ అంటూ ప్రచారం చేస్తున్న కాంగ్రెస్‌ది బస్మాసుర హస్తమన్నారు. ప్రజలు నమ్మి మోస పోవద్దన్నారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన కర్టాక రాష్ట్రంలో ఏ హామీ అమలు కావడంలేదన్నారు. అక్కడి జనం కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు నమ్మి నేడు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. ఆ పరిస్థితిని చేజేతులా మన రాష్ట్రానికి తేవొద్దని ప్రజలను కోరారు. సీఎం కేసీఆరే తెలంగాణకు శ్రీరామ రక్ష అన్నారు.

### సీఎం కేసీఆర్ పథకాలు చూసి ఆకర్షితులవుతున్న యువత..



లింగాలఘనపురం : ఇంటింటా ప్రచారం చేస్తున్న ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి

సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి యువత ఆకర్షితులవుతున్నారని జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి అన్నారు. లింగాలఘనపురానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన యువత బుధవారం నెల్లుట్లలోని బీఆర్‌ఎస్ కార్యాలయ ఆవరణలో చేరగా, వారికి పార్టీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు యువత అహర్నిశలు శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ నాయకులు మోటె వీరస్వామి, గుర్రం యాదగిరిగౌడ్, కొత్తకొండ గోవర్ధన్, గొరిగె పద్మ, కడకంచి కావ్య, పేరబోయిన కుమార్, కొయ్యడ చంద్రయ్య, సోమయ్య, మల్లయ్య, రిజ్వాన్, పాషా, బొల్లంపెల్లి నాగేందర్, ఎండీ జానీమియా, కాటం కుమారస్వామి, ఎడ్ల రాజు, బోయిని జంపన్న, లింగాల ఆదిత్య, కేమిడి యాదగిరి, కొత్తకొండ గంగాధర్, గాదెపాక విష్ణు, శ్రీహరి పాల్గొనగా.. ఎల్ చంద్రశేఖర్, ఈ కార్తీక్, ఈ క్రాంతికుమార్, పీ రమేశ్, ఎన్ శ్రీకాంత్, కే అనిల్, బీ రాజు, డీ హరిప్రసాద్, ఈ కృష్ణ, జీ క్రాంతి బీఆర్‌ఎస్‌లో చేరారు.



జఫర్‌గఢ్ : తమ్మడపల్లి(ఐ)లో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు సుధాకర్‌బాబు

### గడప గడపకూ బీఆర్‌ఎస్ చైతన్యం..



స్టేషన్‌ఘన్‌పూర్ : శివుడిపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: తొమ్మిదేళ్ల కాలంలో బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధితో పాటు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వచ్చే కష్టాలను మండలంలోని ప్రతి గ్రామంలో గడప, గడపకూ తిరుగుతూ బీఆర్‌ఎస్ శ్రేణులు ప్రజలను చైతన్య వంతులను చేస్తున్నారు. బీఆర్‌ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే రాజయ్య సూచనల మేరకు.. బుధవారం నుంచి మూడు రోజుల పాటు గడప గడపకూ బీఆర్‌ఎస్ కార్యక్రమాన్ని బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు ప్రచారం నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా బుధవారం మండలంలోని శివునిపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేశ్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు బూర్ల శంకర్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ శ్రేణులు మూడు గ్రూపులుగా గ్రామంలో ప్రచారం నిర్వహించారు. గడప గడపకూ తిరుగుతూ బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను అందిస్తూ కాంగ్రెస్ మాయ మాటలను నమ్మి కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కరెంటు, దళిత బంధు, బీసీ బంధు, రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి వంటి సంక్షేమ పథకాలు కనుమరుగు అవుతాయన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తే అభివృద్దే లక్ష్యంగా, నిజాయితీగా పాలన అందించే కడియం శ్రీహరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాకుండా, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటాడన్నారు. కడియంను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రచారానికి ప్రజల స్పందన బాగుందని, బీఆర్‌ఎస్ మద్దతు తెలుపుతూ అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్న బీఆర్‌ఎస్‌కే ఓటు వేస్తామని ప్రజలు అంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుర్రం రాజు, సొసైటీ డైరెక్టర్ తోట సత్యం, మార్కెట్ డైరెక్టర్ సరిత, గ్రామ అధ్యక్షుడు బాలరాజు, మాజీ ఎంపీటీసీ ఫాతికుమార్, మాజీ ఉప సర్పంచ్‌లు పిట్టల మల్లయ్య, గుర్రం శ్రీను, రాజశేఖర్, రాజు, అమ్జద్ పాష, కుమ్మం రాజు, గుర్రం శంకర్, అశోక్, భిక్షపతి, శ్రీను, చిట్టి బాబు, మధు, రమేశ్, నాగరాజు పాల్గొన్నారు.

### తమ్మడపల్లి(ఐ)లో బీఆర్‌ఎస్ ఇంటింటా ప్రచారం..

జఫర్‌గఢ్: బీఆర్‌ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి కారు గుర్తుకు ఓటు వేయాలని మండలంలోని తమ్మడపల్లి(ఐ)లో గురువారం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు గాదెపాక సుధాకర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరు కాగా, గ్రామంలో ప్రచారాన్ని జోరుగా సాగించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోపై రైతులు, పెన్షనర్లు, మహిళలు, యువకులకు అవగాహన కలిగించగా, అన్ని వర్గాల ప్రజలు తమ హర్షాన్ని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి ఒక్కొక్కరూ ప్రచార కార్యక్రమానికి స్వచ్ఛందంగా తరలి వచ్చి తమ ఓటు కారు గుర్తుకే అంటూ ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం సుధాకర్‌బాబు మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌ను తిరిగి అధికారంలోకి తీసుకువచ్చి సీఎంగా కేసీఆర్‌ను ఎమ్మెల్యేగా కడియం శ్రీహరిని గెలిపించుకునేందుకు తామందరం కారుగుర్తుకే ఓటు వేయాలన్నారు. లక్ష ఓట్ల మెజార్టియే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సుధాకర్‌బాబు కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కుల సంఘాల బాధ్యులు, మహిళలు పాల్గొన్నారు.